# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1

### పార్టు - ఎ & బి

**తరగతి : 9** (గరిష్ఠ. మార్కులు : 40) **సమయం : 2.45 ని॥**

విద్యార్థులకు సూచనలు :-

1. విభాగం ఎ, బి రెండూ ఒకేసారి ఇవ్వబడతాయి. విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2. విద్యార్థి విభాగం - ఎకి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో వ్రాయాలి.
3. విభాగం - బికి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

**మార్కులు : 30** **పార్టు - ఎ**

**I. అవగాహన - ప్రతిస్పందన :- (12 మార్కులు)**

ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. **1 x 4 = 4**

1. కోరికతో ధనాఢ్యుఁడని కుత్సితు నల్పుని దుష్ట చిత్తునిన్
జేరినవార లీప్సితముఁ జెంది సుఖింపరు హానిఁ గాంతు రా
చారు ఫణాగ్రభాగ విలసన్మణి రాజము గల్గి వెల్గినన్
గ్రూర భుజంగమున్ గవయఁ గూడునె శ్రీకర రాజశేఖరా !

(లేదా)

ఇట్టి మహాను భావులకు హాని యొనర్చి దురంత దోషముల్
గట్టి కొనంగఁ జాల, మతి కల్గవె మానసము లొండుచోట, నీ
పుట్టువునందు నన్నిమును పుట్టఁగఁ జేసినయట్టి దైవ మీ
పట్టునఁ బారిమే పెడినె ! ప్రాణము లింతనె పోవుచున్నవే !

ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పూరించి, భావాన్ని రాయండి. **1 x 4 = 4**

2. కావున శాంతిఁ బొందుటయ .......................................
.......................................................................
.......................................................................
....................................... నొప్పఁ జుమీ జనార్దనా !

**[ Turn Over...**

www.tlm4all.com

(లేదా)

కుల శైలంబులు పాదు ..............................................

..............................................

..............................................

.............................................. భవద్భృత్యుండు సర్వేశ్వరా !

ఈ క్రింది పరిచిత గద్య భాగాన్ని చదవండి. ఇచ్చిన నాలుగు ప్రశ్నలకు సమాధానములు రాయండి. **4 x 1 = 4**

ఒకరోజున, కొన్ని మాసాల కిందట, నేను స్విట్జర్లాండులో ఉన్నప్పుడు ఒక మిత్రునితో పాటు కారులో వెళ్తున్నాను. మా ముందు ఒక అమ్మాయి సైకిలు మీద వెళ్తూ అకస్మాత్తుగా దిగి సైకిలు తోసుకుంటూ నడుస్తున్నది. ఎందుకా అని గమనిస్తున్నాను. రోడ్డు మీద ఉన్న ఒక కాగితం ముక్కను తీసి దగ్గరలో ఉన్న చెత్తకుండీలో వేసి, మళ్ళీ సైకిలెక్కి వెళ్ళిపోయింది. నేను చెప్తున్న దానిలో ఉన్న ప్రాధాన్యత మీకర్థమయిందా ? ఆ చిన్నపాపకు అలా చేయమని ఎవరూ చెప్పలేదు. రోడ్డును శుభ్రంగా ఉంచాలన్న భావంతో రోడ్డుమీద పడి ఉన్న కాగితం ముక్కను చూసినప్పుడు దాన్ని ఎత్తివేసింది. ఆ ప్రాంతాన్ని అందంగా ఉంచాలన్న స్వాభావిక భావమిది.

ప్రశ్నలు :-

3. రచయిత కారులో వెళ్తున్నప్పుడు ఆయన ఏమి గమనించారు?
4. సైకిలు మీద వెళ్తున్న అమ్మాయి ఎందుకు దిగిపోయింది?
5. అమ్మాయిలో ఉన్న స్వాభావిక భావమేది ?
6. పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత :- (18 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **4 x 2 = 8**

7. 'నారాయణా' అనే మకుటంతో శతకం వ్రాసిన కవి గురించి మీకు తెలిసిన విషయాలు వ్రాయండి.
8. ప్రేరణపాఠం ఏ ప్రక్రియో వివరించండి.

[ Contd...3

9. 'చూడడం' అనే కళ ద్వారా ఏ ఏ అంశాలను పరిశీలించవచ్చని నీవు అనుకున్నావు

10. జంఘాలశాస్త్రి గారిలో మీకు నచ్చిన అంశాలు వ్రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాలలో సమాధానం రాయండి. 2 x 5 = 10**

11. 'ఆడిన మాట' పాఠం ద్వారా మీరు గ్రహించిన మంచి విషయాలను వివరించండి.

(లేదా)

సత్వరజస్తమో గుణాలను ప్రతిబింబించిన శివతాండవాన్ని విశ్లేషించండి.

12. 'ప్రబోధం' పాఠం ద్వారా కనుపర్తి వరలక్ష్మమ్మగారు స్త్రీలను గురించి లేఖలో ఏమి ప్రస్తావించారో వివరించండి.

(లేదా)

విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ అవసరాన్ని వివరించండి.

www.tlm4all.com

Regd. No. : [ ] **20-A** Marks : [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1
### పార్టు - బి

తరగతి : 9 (మార్కులు : 10)

| విద్యా ప్రమాణాలు | అవగాహన ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 నుండి 6 | 7 నుండి 12 | 13 నుండి 32 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |
| గ్రేడు | | | | | |

విద్యార్థి పేరు : .................................... సెక్షన్ : ............... రోల్ నెం : ......................

విద్యార్థులకు సూచనలు :-

1. ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను బ్రాకెట్లలో గుర్తించండి.
2. పార్టు - 'బి'కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే వ్రాసి, పార్టు - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

### పార్టు - బి

**III. భాషాంశాలు :- (10 మార్కులు)** $20 \times \frac{1}{2} = 10$

ఈ క్రింది ప్రశ్నలలో గీతగీసిన పదాలకు సరైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో రాయండి.

13. పవి ఇంద్రుని ఆయుధం. (అర్థం గుర్తించండి.) [ ]
    ఎ) ధనస్సు బి) గద సి) వజ్రాయుధం డి) శంఖం

14. పాండురాజు ఆత్మజుడు ధర్మరాజు. (అర్థం గుర్తించండి.) [ ]
    ఎ) కొడుకు బి) మిత్రుడు
    సి) చెలికాడు డి) పనివాడు

15. త్రాచుపాము హానికరమైనది. (పర్యాయపదాలను గుర్తించండి.) [ ]
    ఎ) పాము, భూరుహం బి) ఫణి, భుజంగం
    సి) భూరుహం, భుజంగం డి) భృంగం, ఫణి

[ Turn Over...

16. శ్రీరాముని వివాహం సీతతో జరిగింది. ఆ పరిణయం అందరికీ ఆదర్శం. [ ]
(గీతగీసిన పదాలకు తగిన సమానార్థక పదం గుర్తించండి.)
ఎ) మళ్ళి బి) తాళి సి) పెళ్ళి డి) వెళ్ళి

17. 'శుభాలను కల్గించువాడు' వ్యుత్పత్త్యర్థం ఇచ్చే పదం ఏదో గుర్తించండి. [ ]
ఎ) విష్ణువు బి) ఇంద్రుడు సి) బ్రహ్మ డి) శివుడు

18. 'పాదల చేత నానా వర్ణములతో శరీరం కలది' అనే వ్యుత్పత్త్యర్థం ఇచ్చే పదం ఏది ? [ ]
ఎ) పాము బి) పావురము
సి) సింహం డి) వ్యాఘ్రము

19. ఆవులు గడ్డి మేసి పసిపిల్లలకు పాలను ఆహారంగా ఇస్తున్నాయి. [ ]
(గీతగీసిన నానార్థాలకు సరిపోయే పదాన్ని గుర్తించండి.)
ఎ) విషము బి) గ్రాసము సి) అమృతం డి) పాయసం

20. శ్రీలను పూజిస్తే శ్రీలకు లోటుండదు. (నానార్థాలను గుర్తించండి.) [ ]
ఎ) లక్ష్మి, సంపద బి) దైవము, సుఖము
సి) శివుడు, మోక్షము డి) విష్ణువు, రక్షణ

21. "మీ బిడ్డలకు లక్ష్మీ ప్రసన్నత ఉండి." (వికృతి పదాన్ని గుర్తించండి.) [ ]
ఎ) లచ్చె బి) లక్షి సి) లక్ష డి) లచ్చి

22. ఒజ పాఠాలతో పాటు క్రమశిక్షణ నేర్పుతాడు. [ ]
(ప్రకృతి పదాన్ని గుర్తించండి.)
ఎ) బంధువు బి) తండ్రి
సి) ఉపాధ్యాయుడు డి) మిత్రుడు

23. 'తేనెటీగ' పూలనుండి తేనెను సేకరిస్తుంది [ ]
(సంధి విడదీసిన పదం గుర్తించండి.)
ఎ) తేనే + ఈగ బి) తేనెట + ఈగ
సి) తేనె + ఈగ డి) తేనెటూ + ఈగ

24. పడ్వాదులు పరమగునపుడు 'ము' వర్ణకానికి లోపమూ, పూర్ణబిందువు విభాషనగు. (ఇది ఏ సంధిసూత్రం) [ ]
ఎ) గసడదవాదేశ సంధి బి) పడ్వాది సంధి
సి) పుంప్వాదేశ సంధి డి) సరళాదేశ సంధి

[ Contd...3

25. 'మేఘగంభీరరవము' విని నెమలి బెదిరింది. (సమాసం గుర్తించండి) [ ]

ఎ) షష్ఠీతత్పురుష సమాసము

బి) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము

సి) రూపక సమాసము

డి) ద్వంద్వ సమాసము

26. 'నీలాంబరి' యైన దుర్గాదేవిని భక్తులు పూజించారు. (విగ్రహవాక్యం గుర్తించండి) [ ]

ఎ) నీలము యొక్క అంబరి  బి) నీలమైన అంబరము కలది

సి) నీలమందు అంబరి  డి) నీలమైన అంబరము లేనిది

27. ఉత్పలమాల పద్యానికి యతిస్థానం గుర్తించండి. [ ]

ఎ) 11  బి) 10  సి) 13  డి) 14

28. దోషముల్ చేయుట మంచిది కాదు. (గణమును గుర్తించండి) [ ]

ఎ) మగణము  బి) యగణము

సి) తగణము  డి) రగణము

29. 'స, భ, ర, న, మ, య, వ' గణాలు ఏ వృత్తానికి చెందినవో గుర్తించండి. [ ]

ఎ) ఉత్పలమాల  బి) మత్తేభం

సి) చంపకమాల  డి) శార్దూలం

30. ఉపమాన ఉపమేయాలకు చక్కని పోలిక చెప్పినట్లయితే అది ఏ అలంకారమో గుర్తించండి. [ ]

ఎ) ఉపమా  బి) ఉత్ప్రేక్ష  సి) రూపకం  డి) స్వభావోక్తి

31. సంసారసాగరం ఈదుట చాలా కష్టము (పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించండి) [ ]

ఎ) అర్థాంతరన్యాస  బి) రూపకం

సి) స్వభావోక్తి  డి) శ్లేష

32. కింది వానిలో వృత్యనుప్రాసాలంకారమును గుర్తించండి. [ ]

ఎ) పేదలకు చేయు సేవ

బి) చక్కని చుక్క మా అక్క నక్కి నక్కి చూసింది

సి) భారతములో యుక్తి, భాగవతమున భక్తి, రామకథయే రక్తి

డి) అనాథనాథుడైన శ్రీనాథునకు నమస్సులు

www.tinyfall.com